క్లుప్తంగా

నేడు పశువుల సంత వేలం

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామంలో గల పశువుల సంత వేలాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి అలివేలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ.లక్ష డిపాజిట్, రూ.5లక్షల విలువ గల సాల్వెన్సీ సర్టిఫికెట్ సమర్పించాలని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో దాచేపల్లి ప్రకాష్, కాసుల వెంకటేష్, కటకం ప్రశాంత్, గోశిక కరుణాకర్, నాంపల్లి రమేష్, వేముల నర్సింహ్మ, సూరోజు సత్యనారాయణ, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, సుర్వి నర్సింహ గౌడ్, వనం రాజు, మంగయ్య, దాచేపల్లి శ్రీనివాస్, దేప అనిల్ తదితరులు ఉన్నారు.

పంట రుణాలు మాఫీ చేయాలి

బొమ్మలరామారం : పంట రుణాలు మాఫీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి రైతుకు రైతు బీమా వర్తింపజేసి సబ్సిడీపై ఎరువులు, పురుగుమందులు అందించాలన్నారు. కార్యక్రమంలో వడ్లకొండ భారతమ్మ, దీరావత్ విట్టల్ నాయక్,వల్లపు రామకృష్ణ, ఉడుత మైసయ్య గౌడ్,అమృత,ఆనంద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి సన్మానం



వైద్య ఉద్యోగులను సన్మానిస్తున్న సర్పంచ్ గోదాసు శిరీష

రామన్నపేట : రామన్నపేట మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా కంటి వెలుగు శిబిరం వైద్య సిబ్బందిని రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీష సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎండీ రెహాన్, డాక్టర్లు నరేందర్‌కుమార్, ఫర్వేజ్, వార్డుసభ్యులు లెంకల జ్యోతి, గొలుసుల ప్రసాద్, ఏటెల్లి సునీత, కొమ్ము సుస్మిత, సూపర్‌వైజర్లు వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

బొమ్మలరామారం : అన్నిరంగాల్లో వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన వృత్తిదారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న దోబి పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. జీవనోపాధి కరువైన రజకులకు వ్యక్తిగత రుణాలను మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిజర్ల భూపాల్, జూపల్లి బాల్‌రాజ్, జంగయ్య, జెల్లా పాపులు, మల్లేష్, రాములు,యాదగిరి, లింగయ్య ,బంగారి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న రైతు దీక్షను విజయవంతం చేయాలని బీజేపీ కిసాన్‌మోర్చా మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు బండారు మహేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని శివారెడ్డిగూడెం ఏఎన్‌ఎంగా విధులు నిర్వర్తిస్తున్న వరలక్ష్మి క్యాన్సర్ బారిన పడడంతో వైద్యఖర్చుల నిమిత్తం బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి గురువారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో సిలివేరు వెంకన్న భార్య శోభ అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని గురువారం కర్నె జ్యోతివీరేషం పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగపండ్ల ధనమ్మ, మాజీ ఉప సర్పంచ్ కప్పల లింగయ్య, మాజీ సర్పంచ్ మల్లయ్య, మల్లయ్య, సైదులు, నవీన్, మల్లయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు చెందిన కోమల్ల నరేష్ మృతి చెందాడు. మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కొండే కిష్టయ్య, పోలేపెల్లి స్వామి, కాటపెల్లి పాండు, మంగ బాలయ్య, మంగ పాండు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

- బీటీకి నోచుకోని హాజీపూర్ – మైలారం మీదితండా రోడ్డు
- గుంతలమయంగా మారిన గద్దరాళ్లతండా – తిమ్మాపూర్ రహదారి
- నరకంగా మారిన ప్రయాణం



కంకర తేలిన మాచన్‌పల్లి రోడ్డు



గుంతలమయంగా మారిన మర్యాల రోడ్డు

బొమ్మలరామారం : మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. పలు గ్రామాలకు మెటల్ రోడ్డే పరిమితం కాగా మరికొన్ని చోట్ల బీటీ ఉన్నా మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఈ రోడ్లపై ప్రయాణం నరకంగా మారిందని, అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని బొమ్మలరామారం మండల ప్రజలు కోరుతున్నారు.

రోడ్ల దుస్థితి ఇలా..

హాజీపూర్ నుంచి మైలారం కిందితండా మీదుగా మీది తండా వరకు గల మెటల్ రోడ్డు బీటీకి నోచుకోలేదు. కంకరమయమైన ఈ రోడ్డుపై ప్రయాణం చేయడానికి వాహనదారులు జంకుతున్నారు. అదే విధంగా గద్దరాళ్లతండా నుంచి తిమ్మాపూర్ వరకు మెటల్ రోడ్డు గుంతలమయంగా మారింది. హాజీపూర్ నుంచి మాచన్‌పల్లి బస్టాండ్ వరకు గల మెటల్ రోడ్డు అధ్వానంగా తయారైంది. బండకాడిపల్లి నుంచి మునీరాబాద్, సోమాజిపల్లితండా వరకు గోతులమయమైన మెటల్ రోడ్డే దిక్కుగా మారింది.

నత్తనడకన విస్తరణ పనులు

బీబీనగర్ మండలం కొండమగుడు వరకు గల బీటీ రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండలంలోని చీకటిమామిడి గ్రామం నుంచి మర్యాల మీదుగా భువనగిరి మండలం వడపర్తి వరకు గల రోడ్డు మోకాళ్ల లోతు గుంతలుగా మారాయి. నాగినేనిపల్లి నుంచి మైలారం, మేడిపల్లి, ఫకీర్‌గూడ మీదుగా భువనగిరి మండలం తాజ్‌పూర్ వరకు గల బీటీ రోడ్డుపై పలుచోట్ల కంకర తేలి ప్రమాదకరంగా మారింది. బొమ్మలరామారం మండల కేంద్రం నుంచి హాజీపూర్ గ్రామం వరకు బీటీ రోడ్డు మరమ్మతులకు నోచుకోలేదు.

బీటీ రోడ్డు వేయాలి



మాచన్‌పల్లి గ్రామానికి ఉన్న మెటల్ రోడ్డు అధ్వానంగా గోతులమయంగా మారింది. బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి సంవత్సరం గడుస్తున్నా పనుల్లో ముందడుగు పడడం లేదు. జిల్లా, మండల కేంద్రాలకు వెళ్లే ప్రజలతో పాటు జిల్లా కేంద్రానికి పలు పనులపై వెళ్తున్న గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి బీటీ రోడ్డు వేయాలి.

– వట్టిపల్లి సుదర్శన్, మాచన్‌పల్లి

ప్రమాదాలు జరుగుతున్నాయి



చీకటిమామిడి నుంచి మర్యాల గ్రామం మీదుగా గల రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. మండల వాసులు జిల్లా కేంద్రం, మండల కేంద్రాల ప్రజలకు ఈ రోడ్డు ఒక్కటే దిక్కు. గతంలో మరమ్మతులు చేసినా ఎప్పటిలాగే మారింది. గోతులమయంగా మారిన ఈ రోడ్డుపై పలువురు ప్రమాదాలకు గురయ్యారు. మాచన్‌పల్లి మీదుగా రోడ్డు పనులు, హాజీపూర్ బ్రిడ్జి పనులు ప్రారంభించేలా చొరవ తీసుకోవాలి.

– మోకు మధుసూదన్‌రెడ్డి, మర్యాల

మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలోని వార్డుల్లో మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని 1, 15, 16, 17వ వార్డుల్లో పర్యటించారు. ఈసందర్భంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో సీసీరోడ్లతో పాటు డ్రెయినేజీల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా కందకం తొలగింపు పనులు పరిశీలించారు. ఆయన వెంట జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు చెన్న స్వాతి మహేష్, శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

వాణిజ్య పంటల సాగుతో అధిక లాభాలు



ఆయిల్‌పామ్ మొక్కకు నీరు పోస్తున్న జెడ్పీటీసీ పుష్పలత, అధికారులు

భూదాన్‌పోచంపల్లి: వాణిజ్య పంటల సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జెడ్పీటీసీ కోట పుష్పలత, జిల్లా ఉద్యావన శాఖ అధికారిణి కవిత అన్నారు. గురువారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని కనుముకుల గ్రామంలో ఉన్న రవీందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు వందశాతం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. అంతేకాక మార్కెటింగ్ సదుపాయాన్ని కూడా కల్పిస్తుందని చెప్పారు. తక్కువ నీటి వినియోగంతో వరికి ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట అంజిరెడ్డి, ఆయిల్ ఫెడ్ అధికారి హరీష్, ఏఈఓ రాజశేఖర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



భువనగిరి : కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ స్వప్న



మోటకొండూర్ : పరీక్షలు చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

భువనగిరి : కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ స్వప్న అన్నారు. మండలంలోని వీరవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కాంచన, సురేష్, సాయిప్రసన్న, సుగుణ, సబిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేసుకోవాలి

మోటకొండూర్: ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ విజయ్ అన్నారు. గురువారం మండలంలోని మాటూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, ప్రవీణ్, ధనమ్మ, యాకయ్య తదితరులు ఉన్నారు.

రెండో రోజుకు చేరిన డాక్యుమెంట్ రైటర్ల నిరసన



బంద్ చేసిన డాక్యుమెంట్ రైటర్స్ కార్యాలయాలు

మోత్కూరు : మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ సురేందర్ నాయక్ రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారి నుంచి అధికంగా ముడుపులు వసూలు చేయడంతోపాటు తమ పట్ల దురుసుగా ప్రవరిస్తున్నారని డాక్యుమెంట్ రైటర్లు ఆరోపించారు. మూడు రోజుల బంద్‌లో భాగంగా రెండో రోజు గురువారం ఐదుగురు డాక్యుమెంట్ రైటర్లు తమ కార్యాలయాలను బంద్ చేశారు. వారిలో ఎండీ అహ్మద్, తొగిటి కృష్ణ, బయ్యని నవీన్, బయ్యని గిరిప్రసాద్, కంచర్ల క్రాంతికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



గుండాల : చెక్కులు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన సురిగల భిక్షం, సురిగల మానసకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి దశరథ గుప్తా, ఓడపల్లి వెంకన్న, సర్పంచ్ జక్కుల భిక్షమయ్య, మల్లయ్య, అనిల్, మచ్చగిరి, ఎల్లయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని గోల్లెపెల్లికి చెందిన పోలగోని యాదయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 23 వేల చెక్కును సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు శ్రీధర్ రెడ్డి, కల్కూరి నర్సింహ, వడిచెర్ల మల్లేశం, పొద్దగోని మల్లేశం,రాడపాక శంకర్, కల్కూరి స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌తో పేదలకు మేలు



యాదగిరిగుట్ట : పేర్లు నమోదు చేయించుకుంటున్న ప్రజలు

యాదగిరిగుట్ట : ఆయుష్మాన్ భారత్ తో పేదలకు మేలు జరుగుతుందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు భువనగిరి శ్యాంసుందర్, నాయకులు రంగ సత్యనారాయణ అన్నారు. పీఆర్ ఫౌండేషన్ సహకారంతో ఆయుష్మాన్ భారత్ పథకం ఉచిత ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు.

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని ఇంద్రియాల గ్రామంలో పీవీ శ్యామ్‌సుందర్‌రావు సౌజన్యంతో ఆయుష్మాన్ భారత్ పేర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎర్ర లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల ఉపేందర్, సుధాకర్, ఎర్ర శంకరయ్య, బండి సత్యానారాయణ పాల్గొన్నారు.

ఆర్. కృష్ణయ్యను కలిసిన నాయకులు

యాదగిరిగుట్ట: పట్టణంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరుతూ పలువురు అఖిలపక్ష నాయకులు గురువారం రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో ఉన్న బస్టాండ్‌ను తరలించే ప్రయత్నం జరుగుతుందని ఆర్.కృష్ణయ్యకు అఖిల పక్ష నాయకులు కోరారు. ఆర్.కృష్ణయ్యను కలిసిన వారిలో అఖిల పక్షం నాయకులు కాటబత్తిని ఆంజనేయులు, బబ్బూరి శ్రీధర్, రచ్చ శ్రీనివాస్, కల్వకొలను సతీష్‌రాజ్, కాదూరి అచ్చయ్య, గుడ్ల నరేష్, రంగ రేఖ తదితరులున్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఒంటరి మహిళ బొడ్డు కవితకు కేవీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దయాకరాచారి, ఫౌండేషన్ చైర్మన్ శ్రవణ్‌కుమార్, జిట్టా కృష్ణ, లింగస్వామి, అస్లాంఖాన్, సత్యనారాయణ, శేఖర్, గోపాల్‌రెడ్డి, నాని, వీరేశం, శివ, వెంకటేశం, మహేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ల హక్కులు కాలరాస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ కౌన్సిలర్ల హక్కులను కాలరాస్తున్న చైర్మన్, కమిషనర్లపై న్యాయపరమైన చర్యలకు సిఫారసు చేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కోరారు. ఈమేరకు గురువారం భువనగిరికి వచ్చిన సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది నిరూప్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అప్పురూపంగా తెచ్చిన టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేస్తున్న పనులపై నిజనిర్ధారణ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వారిలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, టీపీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్, కౌన్సిలర్లు, పలువురు నాయకులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు, నాయకులు

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడులు

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మన బస్తీ–మన బడి కార్యక్రమం కింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంజూరైన రూ.55.67 లక్షల పనులకు శంకుస్థాపన చేశారు. గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలకు రూ.12.58 లక్షలు, అంగడీబజార్ ప్రాథమిక పాఠశాలకు రూ.16.14 లక్షల నిధులతో చేసిన పనులను ప్రారంభించారు. మోత్కూరు మండలం మహిళా సమాఖ్యకు మంజూరైన రూ.97 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడానికి మూడేళ్ల కాలంలో రూ.8 వేల కోట్ల నిధులను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసిందన్నారు. మన ఊరు–మన బడి, మన బస్తీ–మన బడి కార్యక్రమం కింద పాఠశాలలను అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఎంపీపీలు రచ్చ కల్పన, దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ గోరుపల్లి శారద, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, డీఆర్‌డీఓ మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, ఏఎస్‌డబ్ల్యూఓ ఆర్.శైలజ, డీపీఎం కడెం శ్రీనివాస్, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, మేఘారెడ్డి, రమేష్, కల్యాణ్‌చక్రవర్తి, కొండా సోంమల్లు, ఎంఈఓ శ్రీధర్, ఏఓ స్వప్న, అడ్డగూడూరు సింగిల్‌విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, దశరథ నాయక్, ప్రధానోపాధ్యాయులు అంజయ్య, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

మోత్కూరు : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని అంగడీబజార్‌లో నిర్మించిన సీతారామస్వామి ఆలయంలో చేపట్టిన విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు గురువారం కొనసాగాయి. ఈ సందర్భంగా సుదర్శన, చండీ హోమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహ్మారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు గోరుపల్లి శారద సంతోష్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, నాయకులు పి.రమేష్, కళ్యాణ్‌చక్రవర్తి, పురుగుల వెంకన్న, గజ్జి మల్లేష్, కుమార స్వామి, వనం స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



భువనగిరి : మహిళలను సన్మానిస్తున్న విధాత ఫౌండేషన్ సభ్యులు

భువనగిరిటౌన్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బాలల సంరక్షణ శాఖ అధికారి సైదులు అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకుని గురువారం స్థానిక పాత మున్సిపాలిటీ కార్యాలయంలో యాక్షన్, ఎయిడ్ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలసదన్, సఖి, యాక్షన్ ఎయిడ్ ప్రతినిధులు మాధవి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలోని స్టాన్‌ఫోర్డ్ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం విధాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఫౌండేషన్ చైర్మన్ గుజ్జ రమేష్, సీనియర్ న్యాయవాది రహీం, కౌన్సిలర్ తంగళ్లపల్లి శ్రీవాణి, నల్లమాస సుమ, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా విద్యుత్ మహిళా ఉద్యోగులు వైఎస్సార్ గార్డెన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఈ శ్రీనాథ్, డీఈ మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.లక్ష్మయ్య, బోయ రాములు, ఇడెం రాజబాబు, వెంకటగిరి పలువురు ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంపచెట్లను తొలగించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న మత్స్యకార్మికులు

రామన్నపేట : మండల కేంద్రంలోని వెంకటరామయ్య చెరువు, కొమ్మాయిగూడెం పెద్ద చెరువులలోని కంపచెట్లను తొలగించాలని కోరుతూ పలువురు మత్స్యకారులు గురువారం ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సొసైటీ అధ్యక్షుడు కందుల హన్మంత్, కార్యదర్శి పిట్టల మత్స్యగిరి, మహిళాసొసైటీ ఉపాధ్యక్షురాలు రేపాక పోచమ్మ, యాట ఇస్తారి, శ్రీకాంత్, లలిత, భాగ్యమ్మ, రాములమ్మ, లక్ష్మి, ఇందిరమ్మ, సుక్కమ్మ, భాగ్యమ్మ, పద్మ, అనసూయ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

అడ్డగూడూరు : మండల కేంద్రానికి చెందిన పూలపెల్లి రాంరెడ్డి ఇటీవల మృతి చెందాడు. రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి గురువారం మృతుడు రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ పూలపల్లి జనార్దన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కంచర్ల రామకృష్ణారెడ్డి

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

ఆలేరు రూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో రూ.50లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గుర్రాల బాల్‌రాజు, తోడేటి నరేందర్, అమృతం బాల్‌రాజ్, గోండ్ల మఠం రాజశేఖర్, జంగా పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

రవీందర్‌గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ఆత్మకూరు(ఎం): తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందిన మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు పొనగాని రవీందర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండలంలోని తుక్కాపురంలో మృతి చెందిన రవీందర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడారు. రవీందర్ గౌడ్ కుటుంబానికి ఇద్దరు చిన్న అమ్మాయిలో ఉన్నారని, ప్రభుత్వం రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ మారుపాక అంజయ్య రూ. 5వేలు, సీపీఐ మండల శాఖ రూ. 2వేలను అందచేశారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి జల్లి రాములు, జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు, నాయకులు మారుపాక వెంకటేష్, ఎల్లంకి మహేష్, దుర్గాపతి నర్సయ్య, చెరుకు మల్లేశం, ఎర్కల పాపయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి మహిళ అప్పగింత



మహిళను అప్పగిస్తున్న అమ్మఒడి ఆశ్రమ నిర్వాహకులు శంకర్

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో ఉన్న మానసిక వికలాంగుల అమ్మఒడి అనాథాశ్రమాన్ని ఆశ్రయించిన మండల అండాలు అనే వృద్ధురాలిని ఆశ్రమ నిర్వాహకుడు జెల్లా శంకర్ చేరదీశారు. గురువారం ఆమెను చౌటుప్పల్‌లోని సాయి యాదాద్రి వృద్ధాశ్రమంలో చేర్పించారు. తమ కుటుంబ సభ్యులు వదిలేసారని అందుకే అమ్మఒడి ఆశ్రమానికి వచ్చానని వృద్ధురాలు చెప్పడంతో తమది మానసిక వికలాంగుల ఆశ్రమమని తెలిపి, ఆమెను చౌటుప్పల్ ఆశ్రమంలో చేర్పించినట్లు శంకర్ పేర్కొన్నారు. ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలియజేసినట్లు చెప్పారు.